


# నవభూమి

## జిల్లా అనుబంధం

07 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


# ముఖ్యమంత్రి మా ఇంటికి రావడం ఎంతో ఆనందంగా ఉంది





**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** గిరిజనులమైన మా ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం, మా ఇంట్లో ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం తో వండిన అన్నం తినడం మరింత సంతోషంగా ఉంది. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలా ఓ గిరిజనుడి ఇంట అన్నం తినలేదు. మా యోగక్షేమాలు ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందుతున్నాయా? ఎలా ఉన్నాయని వాకబు చేశారు. ఓ పట్టు చీర, పట్టు పంచె పెట్టారు. మా మేనమామ మాకు ఇవి పెట్టినట్టు భావిస్తున్నాము. రాముల వారి కళ్యాణం అనంతరం ముఖ్యమంత్రి మా ఇంటికి రావడం మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. సీఎం కు, మిగతా వారందరికీ శ్రీనివాసరావు కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది



# సామాన్యుడి ఇంటి భోజనానికి అసామాన్యుడు

- సీఎం రేవంత్ రెడ్డి రాకతో ఆనందంతో
- ఉబ్బి తబ్బిబ్బు అయిన శ్రీనివాసరావు కుటుంబం

**కొత్తగూడెం / బూర్గంపాడు ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధులు:** తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తిస్థాయిలో సన్న బియ్యం పంపిణీ చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి సారపాక లోని తాళ్ల గొమ్మురు గ్రామంలోని నాయక్ పొడ్ గిరిజన తెగకు చెందిన బూరం శ్రీనివాస్ ఇంట్లో సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవి చూశారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా తన ఇంటికి భోజనానికి తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు రావడంతో ఆ కుటుంబానికి, ఆ గ్రామప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యం తో పాటు పాయసం, పులిహోర, సేంద్రీయ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ, బెల్లం పానకం, వడపప్పు, ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. ముఖ్యమంత్రి సంతోషంగా తనివి తీర ఆహార పదార్థాలు తిన్నారు. శ్రీనివాస్ తర్వాత కుటుంబ సభ్యులను అభినందించారు. సీఎం మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఆహార భద్రత



కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని, సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రరాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనంతరం బూరం శ్రీనివాసరావు తల్లి శంకరమ్మ తన భర్త జిసిసి సేల్స్ మెన్ గా పనిచేసే 2015లో పదవి విరమణ పొందాడని, తన కుమారుడు ఎంఏ బీఈడీ వరకు చదువుకొని కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన కూతురు చిన్నప్పటినుండే మానసికంగా సైకాలజీకల్ గా, కనుచూపు లేక చాలా అవస్థలు పడుతున్నామని సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తాసిల్దార్ ముజ్మిల్ ఖాన్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన విజయవంతానికి

# ముందుండి నడిపిన మంత్రి తుమ్మల



**కొత్తగూడెం ఏప్రిల్ 6 (ఎంఏ వహాబ్ / నవభూమి ప్రతినిధి):** భద్రాచలం అన్నా, భద్రాద్రి రాముడన్నా రాష్ట్ర మంత్రి తుమ్మలకు ప్రత్యేక అభిమానం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంటే ఆయనకు ఎంతో ఇష్టం. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన అనుభవం తుమ్మలది. శాఖ ఏదైనా ఆ శాఖలపై ఆయనకి ఉన్న పట్టు అనన్య సామాన్యం. కార్యక్రమం ఏదైనా సరే బాధ్యతలను తనపై ఉంచుకొని కట్టుదిట్టమైన ఏర్పాట్లని పకడ్బందీగా నిర్వర్తించడంలో ఆయనకు ఆయనే సాటి అన్న పేరుంది.. అధికారులు సైతం తుమ్మల చెబితే ఆగమేఘాలపై పనులు చక్కబెడతారు. వివిధ శాఖలపై తుమ్మల కు మంచి పట్టు ఉంది. ఎన్టీఆర్ జమానా నుండి కూడా పదుల సార్లు రాములవారి కల్యాణ క్రతువులో తుమ్మల ప్రత్యక్ష పాత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి తొలి సారి శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి కల్యాణానికి వచ్చారు. సీఎం రాక ఖరారు అయినప్పటి నుండి తుమ్మల పలుమార్లు భద్రాచలం పర్యటించి అధికార్లకు తగిన సూచనలు చేశారు. గత రెండు రోజులుగా భద్రాద్రి జిల్లాలో తిష్ట వేసి జరగబోయే కార్యక్రమాల్ని అన్నింటిని దగ్గరుండి పర్యవేక్షించారు. దీనితో ఆదివారం అన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయగలిగారు. కళ్యాణానికే కాకుండా బూర్గంపహాడ్ మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట సీఎం భోజనం చేసే కార్యక్రమం సైతం ముందస్తుగా పర్యవేక్షించి ఏ ఇబ్బంది రాకుండా చూశారు మంత్రి. అనునిత్యం తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైతే రాజధానికి పరుగులు తీస్తూ తమ నియోజకవర్గానికి నిధులు సమకూర్చుకుంటూ ఇటు ప్రజలకి అటు ప్రభుత్వానికి సరి సమాన సమయాన్ని కేటాయిస్తూ తన రాజకీయ అనుభవాన్ని మేళవించి అభివృద్ధి కార్యక్రమాలని పరుగులు పట్టిస్తున్నారని తుమ్మల ప్రతిష్ట తెచ్చుకున్నారు.

# బీఆర్ఎస్ సహా వామపక్ష నేతల.. ముందస్తు అరెస్టు

**బూర్గంపహాడ్-నవభూమి:** శ్రీరామనవమిలో భాగంగా భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం హాజరైన నేపథ్యంలో బీఆర్ఎస్ సహా సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, మాలమహానా డు నాయకులను శనివారం అర్ధరాత్రి పోలీసులు ముం దస్తు అరెస్టు చేశారు. గ్యారెంటీ హామీల అమలులో ప్రభు త్వ వైఫల్యాన్ని నిలదీస్తారేమోనని, సీఎం కాన్వాయ్‌ను అడ్డుకుంటారేమోననే అనుమానాలతో వారిని అదుపులోకి తీసుకున్నారు.అయితే, భద్రాచలంలోని సీతారాముల కల్యాణంలో పాల్గొన్న అనంతరం భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుడైన గిరిజనుడు బూరం శ్రీనివాసరావు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సారపాకకు వచ్చే షెడ్యూల్ ఉంది. ఆయన సారపాకకు వచ్చిన క్రమంలో బీఆర్ఎస్ నేతలు, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, మాలమహానాడు నాయకులు నిరసన కార్యక్రమాలు చేపడతారన్న భయంతో ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శనివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో బూర్గంపహాడ్ మండలంలోని ఆయా నేతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత వారిని భద్రాచలం పోలీసు స్టేషన్‌కు, అక్కడి నుంచి కిన్నెరసానిలో ఉన్న పాల్వంచ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు.

**ప్రజలను ప్రభుత్వం మోసం చేసింది: నేతలు**

6 గ్యారెంటీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఓటేసి గెలిపించిన ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్, వామపక్ష నేతలు విమర్శించారు. పాలనా పగ్గాలు చేపట్టి 15 నెలలు దాటినా హామీలు అమలుచేయకుండా కాలయాపన చేస్తోందని, తాజాగా సన్నబియ్యం పేరిట ఆర్భాటాలు చేస్తూ హామీలను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, చల్లకోటి పూర్ణచందర్‌రావు, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, పంగి సురేశ్, సీపీఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, గడ్డం స్వామి, వెంకట్రావు ఉన్నారు.

# ఇల్లెందులో పగడాల ప్రవీణ్ సంతాప కూడిక





**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని స్ట్రట్ ఫిట్ బస్తీ యూత్ ఆద్వర్యంలో ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ గాదం ఎలీషా బాబు, పాస్టర్ గోరెముచ్చు ప్రసాద్, పాస్టర్ మర్సకట్ల బాబురావు, స్థానిక పెద్దలు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ జి ఎలిషా బాబు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలియజేశారు. గొప్ప ఐటీ పారిశ్రామిక వేత అయి ఉండి కూడా దేవుని కొరకు సమస్త వ్యాపారాలను పక్కన పెట్టి దేవుని పనిలో ఘనంగా వాడబడినారని తెలిపారు. పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రవీణ్ కి దేవునిపట్ల చాలా చిత్తశుద్ధితో క్రమ శిక్షణతో దేవుని పని చేశారని కొనియాడారు. ఇలా చనిపోవడం చాలా దారుణమని ఈ సందర్భంగా తెలిపారు. పాస్టర్ బాబురావు మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై వస్తున్న అవాస్తవాలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలిపారు. ప్రవీణ్ దేవునిపనిలో వాడబడి దేవుని కొరకు చనిపోయారని చెప్పారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ ప్రవీణ్ వ్యక్తిగత జీవితం గురించి కాసేపు వివరించారు. ఆయన చాలా నిరాడంబరమైన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రట్ ఫిట్ బస్తీకి చెందిన పాస్టర్లు పెద్దలు, మహిళలు యువకులు, పిల్లలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, భక్తులకు పులిహార మజ్జిగ పానకం పంపిణీ

**భద్రాచలం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా భద్రాచల పట్టణంలోని బస్టాండ్ పక్కన దుర్గా గుడి ఆవరణంలో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పానకం పులిహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ పులిహార పానకం పంపిణీ చేయడం సభ్యులకు ఆనందంగా ఉందని కొంతైనా భక్తులకు సెద తీర్చేందుకు అవకాశం కల్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరసింహచారి, మధు, హరిబాబు, అప్పరి రాము పాల్గొన్నారు





# మిత్రుడి ఆశయ సాధనకు స్నేహితుల కృషి

- జేఎస్ఆర్ ఫౌండేషన్ పేరుతో ఐదేళ్ళుగా సేవా కార్యక్రమాలు
- రక్తదానం, అన్నదానంతో పాటు పలు సేవలు
- శ్రీరామనవమికి భద్రాద్రి వచ్చే భక్తులకు పానకం, మజ్జిగ, పులిహోర పంపిణీ



**బూర్గంపాడు ఏప్రిల్ 6 నవభూమి:** బూర్గంపాడు మండలంలోని సారపాక తాళ్లగొమ్మోరుకు చెందిన జమ్మి షణ్ముఖరావు ఊహ తెలియని వయస్సులో గోదావరి నదిలో మునిగి మృత్యువాత పడ్డాడు. జమ్మి షణ్ముఖరావు జ్ఞాపకార్థం జె ఎస్ ఆర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి 5 సంవత్సరాలుగా సోదరుడు సాయిరాంతో పాటు స్నేహితులు బండారి జస్వంత్, వల్లపు రోహిత్, ముత్యాలు జై చరణ్, ప్రవీణ్, భరత్, బొల్లం మహేష్, జమ్మి పవన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయంతో పాటు అవసరమైన వారికి రక్తదానం, పేదలకు అన్నదానం వంటి కార్యక్రమాలు చేపడుతూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రతి ఏడాది శ్రీరామనవమి వేడుకలకు భక్తులకు ఆహారం, పులిహోరా, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ తమ స్నేహితుడిపై ఉన్న మమకారాన్ని చాటుతున్నారు. జమ్మి షణ్ముఖరావు ఆశయ సాధన కోసం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు మా మిత్ర బృందం ఎళ్ళవేళలా సిద్ధంగా ఉంటుందని మిత్రులు చెప్పడం విశేషం. సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి కళ్యాణానికి వచ్చే భక్తులకు పానకం, మజ్జిగ, మంచినీరు, పులిహోర ప్రసాదం అందిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ముఖద్వారం సారపాక ఆర్చి దగ్గర ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి భక్తుల కోసం చేస్తున్న మా ఈ ప్రయత్నం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, జమ్మి షణ్ముఖరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతల అరెస్టు అక్రమం

- ప్రజాస్వామ్యతవాదులు ఖండించాలి
- మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకనేపల్లి



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 6 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో సీతారామ కళ్యాణానికి వస్తున్న సందర్భంగా శని, ఆదివారాల్లో ఖమ్మం జిల్లాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ ప్రజా సంఘాల కార్యకర్తలను, నాయకులను అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాజ్యాంగబద్ధంగా రాజకీయ కార్యకలాపాల నిర్వహిస్తున్న సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులను, కార్యకర్తలను ముఖ్యమంత్రి భద్రాచలం రావడానికి పోలీసుల అక్రమ అరెస్టుకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రజాస్వామ్యక పద్ధతిలో బడుగు బలహీన వర్గాల తరఫున వారి సమస్యలపై పోరాటాల నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని అరెస్టులతో భయపెట్టలేరన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి పర్యటనకు మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, అరెస్టులు చేయించటం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పరిష్కరించాలన్నారు.

ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. అవాస్తవ మోసపూరిత వాగ్దానాలతో ప్రపంచ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నించటాన్ని భరించలేకపోతున్నారన్నారు. గత పాలకులకు, ప్రస్తుత పాలకులు ప్రజా ఉద్యమాలను అణిచివేయటంలో ఏమాత్రం తేడా లేదన్నారు. ప్రజల్లో భ్రమలు కల్పించి మోసగించడంలో ఇద్దరూ ఒకటే అన్నారు పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజా సమస్యల మీద నిరంతర ఉద్యమాలు చేస్తూనే ఉంటారన్నారు. అక్రమ అరెస్టులకు ప్రజలు భయపడరు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేకంగా అరెస్టు చేయడం అంటే, ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే నన్నారు. ప్రజా ఉద్యమాలను చూసి సహించలేని స్థితకి కాంగ్రెస్ పాలకులు వచ్చారన్నారు. జిల్లావ్యాప్తంగా ఖమ్మం నగరంలో ఆవుల అశోక్, కే శ్రీనివాస్, ఎన్ ఆజాద్, మణుగూరులో టీ యు సి ఐ నాయకుడు ఆర్ మధుసూదన్ రెడ్డి, తదితరులను అరెస్ట్ చేశారన్నారు. ఇది సరైన చర్య కాదన్నారు. ప్రజా సంఘాలను పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం మానుకోవాలని గోకనేపల్లి డిమాండ్ చేశారు. పోలీసులకు విచ్చలవిడి అధికారాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి పూనుకోవటం సరైన పద్ధతి కాదని విమర్శించారు. అక్రమాల అరెస్టులను మానుకోవాలని, పోలీసుల కస్టడీలో ఉన్న వారందరిని కూడా వెంటనే విడుదల చేయనా డిమాండ్ చేశారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 6:** ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావులు బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిక అండగా ఉండాలన్నారు. అనంతరం పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఫలితం ఆశించకుండా అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న బిజెపి సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, దుద్దుకూరు వెంకటేశ్వర్ రావు, అర్కార శ్రీరామారావు, ఒక్క లంక సుబ్రహ్మణ్యం, డోకుపర్తి రవీందర్, మందటపు సుబ్బారావు లను ఘనంగా సన్మానించారు. అనేకమంది త్యాగాలు చేసి సిద్ధాంతం కోసం పనిచేసి అమరులైనారు వారి త్యాగాల ఫలితమే ఈరోజు అధికారంలోకి వచ్చి పేద ప్రజలకి మంచి చేయడం జరుగుతుంది అమరులైన వారందరినీ ఈరోజు స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేదలకు మంచి చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్యామ్ రాథోడ్, జ్వాలా నరసింహారావు, కొలిపాక శ్రీ దేవి, మంద సరస్వతి, పమ్మి అనిత, విజయ రెడ్డి, గడిల నరేష్, కుమిలి శ్రీనివాస్, మందడపు దిలీప్ రెడ్డి,బండ్ల రీగన్ ప్రతాప్, డీకొండ శ్యామ్ నాగమణి నీలిమ దార్న శంకర్ మోరం కిరణ్ కుమార్,రుద్ర ప్రతాప్ ,వెగ్గలం జగదీష్ , మోహన్ నాయక్ రేఖ సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి ఐక్యతకు చిహ్నం

- కల్యాణ మహోత్సవంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా










**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొని ఐక్యతను చాటుదామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు సెంటర్లో ఆదివారం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని, రైల్వే స్టేషన్ సెంటర్లో ఎస్ కె టి సంస్థ ఏర్పాటు చేసిన ప్రసాద, మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో జరిగిన కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పండుగలవేళ ఊరూ..వాడా ఏకమై ఉత్సహంగా సంబురాలు జరుపుకోవడం, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ముఖ్యానంగా యువకులు బాధ్యత వహించడం శుభపరిణామమన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భావితరాలకు ఈ సంప్రదాయాన్ని అందించడం హర్షణీయమన్నారు. భవిషత్తులోనూ పండుగలను రెట్టింపు ఉత్సహంతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపోతు సాయి బాబు, నెరేళ్ల రమేష్, సత్యనారాయణ చారి, బండి నర్సింహ, దుర్గ, ఉత్సవ కమిటి సభ్యుల పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య పార్టీ నుండి బహిష్కరించిన కాంగ్రెస్



**గుండాల ఏప్రిల్ 6 నవభూమి:** అనంతోగు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన మూగ జీవుల ఆపహరణలో ప్రధాన నిందితుడు అయినటునటువంటి ముత్తాపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించిన పిఎస్ఆర్-పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ. ఇట్టి కార్యక్రమం అనేది తన వ్యక్తిగత వ్యవహారం అని దీనికి పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని ఇలా ప్రజలను గాని మూగ జీవాలను గాని పార్టీ వ్యతిరేక మరియు ప్రజా అసాంగిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వ్యక్తి పైన అయినా ఇలాంటి చర్యలే తీసుకోబడుతుందని కమిటీ వారు తెలియజేయడం జరిగింది. ఇదిలా ఉండగా పూనెం సమ్మయ్య అనే వ్యక్తి తన వ్యక్తిగతంగా చేసినటువంటి కార్యక్రమాన్ని అడ్డు పెట్టుకుని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పై బురద జల్లే ప్రయత్నం చేయడం వారి అవివేకం అని అలాగే పార్టీ కోసం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తుల పేర్ల ని ఇన్వాల్వ్ చేసి వారి మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం చేయడం సమంజసం కాదని ఇలా తప్పుడు ప్రచారాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొంగులేటి పాయం యువసేన కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఖదీర్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్, రోళ్లగడ్డ మాజీ సర్పంచ్ అజ్మీరా మోహన్, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, మండల నాయకులు పాయం గణేష్, వాజీద్, సుతారి చంటి, ఖాసీం, ఇస్రార్, నూనావత్ రవి, పల్లపు రాజేష్, గుర్రం పుష్పరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామభక్తులకు ముస్లింల మజ్జిగ పంపిణీ



**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**మతసామరస్యానికి ప్రతీక శ్రీరామనవమి సందర్భంగా రామ భక్తులకు కొత్తగూడెం గణేష్ బస్తీలో ఆదివారం ముజీబ్ పాన్ షాప్ వద్ద మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు ముజీబ్ ఆయన కుమారులు

## వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం




**గార్ల, నవభూమి, ఏప్రిల్ 6:** బుడుగు బలహీన వర్గాల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ అమరత్వం పొందిన కట్ట బోయిన వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. గార్ల మండలం మద్ది వంచ గ్రామంలో ఆదివారం వెంకటేశ్వర్లు 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ప్రజా ఉద్యమాలు, మరోవైపు పార్టీ పురోభివృద్ధికి సాగించిన స్పూర్తితో నేడు పాలక వర్గాలు సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తొలుత వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద పార్టీ నాయకుడు షేక్ యాకుబ్ పతాకాన్ని ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, జనార్ధన్, బిక్షమయ్య, వెంకన్న, భీమ్లా, భీముడు, వీరన్న, బాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

- యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో సంబురాలు
- మంత్రి తుమ్మల కృషికి ప్రశంసలు






**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** దేశంలోనే తొలిసారిగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో కొత్తగూడెంలో సంబరాలు మిన్నంటాయి. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో విద్యార్థులు, అధికారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలేజ్ ఇంజనీరింగ్ ను యూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు అందులో పేర్కొన్నారు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫోటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ఫోటోలతో హార్టియెస్ట్ థాంక్స్ అంటూ ఫ్లెక్సీ లో పేర్కొన్నారు.

ఈ మేరకు కాలేజీలో సమావేశం ఏర్పాటు చేసుకుని కేక్ కట్ చేసి పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్ మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లేసెమెంట్ అధికారి డాక్టర్ వి రాము, ఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ రాజారావు, ల్యాబ్ అసిస్టెంట్ డి శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాస్,ఇతర టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు సమావేశమై సంబరాలు చేసుకున్నారు. కాగా ఈ యూనివర్సిటీ మంత్రి తుమ్మల మానస పుత్రికగా చెప్పొచ్చు. తుమ్మల కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు

# మండల కేంద్రంలో బిజెపి పార్టీ 45 ఏళ్ల ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**వీపనగండ్ల ఏప్రిల్ 7 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆవుల నారాయణ మాట్లాడుతూ,,, 06-07-1980 ప్రారంభమై భారతీయ జనతా పార్టీ రెండు ఎంపీ సీట్లు నుండి ప్రస్తుతం మూడు పర్యాయాలు కేంద్రంలో వరుసగా అధికారం చేపట్టింది అలాగే ప్రధానమంత్రి గా మూడుసార్లు నరేంద్ర మోడీ గెలుపు పొందారు అలాగే 370 ఆర్టికల్ ,అయోధ్య రామ మందిరం, త్రిబుల్ తలక్, అయోధ్య రామ మందిరం, ప్రస్తుతం వోక్స్ బోర్డ్ ఇలాంటి చట్టాలను శాంతియుతంగా పరిష్కరించి ఎన్నో సంస్కరణను తీసుకువచ్చి దేశ ప్రజల అభిమానం పొంది దేశంలో అతిపెద్ద పార్టీగా నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారం రావడం ఖాయామని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు బిజెపి కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యంత వైభవంగా రాములోరి కళ్యాణం





**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 6:** శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం నగరం 23వ డివిజన్ స్తంభానీ నగర్ లో సీతారామచంద్రమూర్తి కళ్యాణం ఎంతో ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. వాలూరి ఝూన్సీ వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాల నుండి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం సైతం మేళ తాళాలు పురోహితుల వేద మంత్రాల మధ్య సీతారామచంద్రమూర్తి దంపతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**యాటపాక ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కోలహాలాల మధ్య ఎంతో కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. అనంతరం వచ్చిన భక్తులందరూ కూడా తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాసరావు, గుండాల ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, అన్నెం ఏడుకొండలు రెడ్డి, మోర్తాల రామిరెడ్డి జయచంద్రారెడ్డి, చేకూరి రామ్మోహన్రావు, పుట్టి వెంకటయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి, దామెర్ల రేవతి, పోతుగుంట్ల బాలకృష్ణ, దుద్దుకూరు శ్రీనివాసరావు, పుట్టి శ్రీనివాసరావు, విజ్జగిరి రవితేజ, పంతాడి అంజి, గ్రామంలోని పెద్దలు రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**చేగుంట ఏప్రిల్ 7 నవభూమి-** చేగుంట మండల అధ్యక్షులు చింతల భూపాల్ ఆధ్వర్యంలో పార్టీ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది

# జయరాజ్ ఆధ్వర్యంలో ఆరోగ్య ఉద్యమం

### ■ నేటి నుండి ఆరోగ్య దీక్షకు శ్రీకారం





ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణకు సంబంధించిన అనేక అంశాలు మరుగున పడిపోతున్నాయి. ఇది మనకు నష్టదాయకం. మనకు వస్తున్న జబ్బుల్లో 95 శాతానికి పైగా ఆటో ఇమ్యూన్ డిసార్డర్స్, డి-జనరేటివ్ ( స్వయం ప్రతిబంధక వ్యాధులు), సైకో- సోమాటిక్ డిసీజస్ లే. వీటిని ఆధునిక వైద్యశాస్త్రం, లైఫ్ స్టైల్ డిసార్డర్స్ అని నిర్వచించింది. షుగరు, బి.పి, థైరాయిడ్, క్యాన్సర్, సోరియాసిస్ మొదలు నడుము నొప్పులు, మోకాళ్ళ నొప్పులు దాకా, స్త్రీల హార్మోన్ ఇన్ బ్యాలన్స్ ల నుండి సైనస్, అల్సర్, మొలలు, కిడ్నీ ఫెయిల్యూర్స్ వరకు ఈ కోవలోనివే. వీటన్నింటికి మన జీవన విధానంలోని లోపాలే ప్రధాన కారణంగా ఉన్నాయి. వీటికి తోడు కరోనా వచ్చి పోయాక గుండె జబ్బుల మరణాలు అధికంగా పెరిగాయి. వీటన్నింటికి సరైన పరిష్కారం మన జీవన విధాన్నాన్ని సరిచేసుకోవడమే.

ప్రకృతి నియమాలు తలక్రిందులవుతున్నాయి. శీతాకాలంలో ఎండలు, ఎండాకాలంలో వానలు, వానాకాలంలో చలులు.. ఏది ఏకాలమో చెప్పలేని పరిస్థితులలో ఉన్నాము. ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కారణం అని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.

అడవులు నశించిపోతున్నాయి, ఒక్క గాలి దుమారానికి లక్షల కొలది చెట్లు నేలరాలడం చూస్తున్నాం. సముద్రాల నీటి మట్టంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. దీనితో వచ్చే అకాల వర్షాలతో పంటనష్టం, ప్రాణనష్టం, ప్రాణవాయువు దొరకక అల్లాడుతున్న ఢిల్లీ ప్రజలను మనం చూస్తూనే వున్నాం.

సరైన అవగాహన లేనందున మనం నిత్యం తీసుకునే ఆహార ఉత్పత్తులు ప్రతిఒక్కటి కలుపుమందు, పురుగుమందులు లేనిదే రావడం లేదు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో ఇంట్లో వంటలకు బదులుగా, ఆర్డర్ చేస్తే చాలు ఆహార పదార్థాలు ముంగిటే వాలిపోతున్నాయి. కల్తీ ఆహారాలు తినడంతో ఆసుపత్రుల్లో క్యూ లైన్లు పెరిగిపోవడం చూస్తున్నాం. ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని ఆవరించింది. అందరికి తమ బాధ్యతలను గుర్తుచేసేందుకు, సంస్కృతిలో మార్పులు తీసుకువచ్చేందుకు కొత్తగూడెం లోని ప్రకృతి ఆశ్రమం చేస్తున్న కృషి అమోఘం.

రైతులలో, ప్రజలలో, ఉద్యోగులలో, విద్యార్థులలో, ఇటీవల పోలీసులలోను, ఆత్మవిశ్వాసం సడలి, ఆత్మహత్యలకు పూనుకుంటున్న విపత్కర పరిస్థితులు సైతం నెలకొన్నాయి. పై వాటన్నీటికి ప్రధాన కారణం జీవన విధానంలోని లోపాలు, సామాజిక పరిజ్ఞానం పెంచుకోలేకపోవడం, ఆధ్యాత్మికతపై ఏకాగ్రత లేకపోవడం, పర్యావరణ స్పృహ కోల్పోవడం. ఆరోగ్యం తోపాటు ఆయారంగాలలో కనీస పరిజ్ఞానం పెంచుకోవాలనే అవగాహన లోపించడం. మనం బాగుండాలి, మన సమాజం బాగుండాలి, మనకున్నది ఒక్కటే జీవితం, దీనిని సాధ్యమయినంత ఆనందమయంగా తీర్చిదిద్దుకోవాలి, ఆరోగ్యవంతమైన సమసమాజాన్ని నిర్మించుకోవాలి. మనకోసం ఎవరూ రారు. ప్రకృతి మన కన్నతల్లి, మనం ఆరోగ్యంగా జీవించగల వనరులన్నీ ప్రకృతిలోనే ఉన్నాయి. అందుకే పంచభూతాల ద్వారా చాలా సహజంగాను, సులభంగాను లభించే గాలి, నీరు, సూర్యరశ్మిలను ఆరోగ్య రక్షణకు ఉపయోగించుకునే వివిధ పద్ధతులను ప్రజలకు తెలియచేప్పేందుకు, ఆరోగ్యకర పంటలపై అవగాహనను కల్పించేందుకు, ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు, మంచి సామాజిక ఆలోచనలతో సమాజాన్ని మార్చుకునేందుకు గత 15 యేళ్ళుగా కొత్తగూడెంలోని ప్రముఖ ప్రకృతి కవి, రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత జయరాజు నేతృత్వంలో సింగరేణి సాహితి సాంస్కృతిక ప్రకృతి ఆశ్రమం కృషి చేస్తుంది. క్యాన్సర్ పై అవగాహనను పెంచేందుకు, మిల్లెట్స్ ని జిల్లా ప్రజలకు పరిచయం చేసేందుకు, యోగ ప్రాముఖ్యతను తెలిపి, బెంగళూరు శ్వాస యూనివర్సిటీ ద్వారా క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్ ఇప్పించి యోగా మాస్టర్లను తయారు చేసేందుకు, ఔషధ మొక్కల ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసేందుకు కొందలాది ఔషధ మొక్కలతో ప్రదర్శన ఏర్పాటు చేసి, వేలాది మందికి అవగాహనను కల్పించడంలోనూ, ప్లాస్టిక్ వాడకం మూలంగా సమాజం ఎంత కలుషితం అంుుపోతుందో తెలియజెప్పేందుకు, అల్లోపతి, ఆయుర్వేదం, యోగా, యునాని, నాచురోపతీ, హెూమియోపతి, మర్మకళ, అక్యూ పంక్చర్, అక్యూ ప్రెషర్ సైన్స్, ఖైరో ప్రాక్టీస్ మొదలైన ఆల్టర్ నేటివ్ తెరపీస్ ని పరిచయం చేయటంలోనూ , పర్యావరణ సభలనుగత 15 యేళ్ళుగా, వందలాది మంది తో నిర్వహించింది. దీనిలో భాగంగా శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యంతో పాటు, ప్రకృతి పర్యావరణములపై అందరికి అవగాహన కల్పించేందుకు గత నెల 23 న, కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్లో ప్రకృతి -ఆరోగ్య మహాసభలు ఆశ్రమ వ్యవస్థాపకులు జయరాజు నేతృత్వంలో, ఆశ్రమం కో-ఆర్డినేటర్ సుగుణారావు సారథ్యంలో విజయవంతంగా నిర్వహించింది. ఈ సభలలో ప్రకృతి ప్రేమికులు, పర్యావరణవేత్తలు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రకృతి వైద్యులు, సామాజికవేత్తలు, ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని అనేక అంశాలపైన బోధించారు. ఈ సభలలో తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ ప్రకృతి ఆరోగ్య ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని సంకల్పించారు. దానిలో భాగంగా నేడు ప్రముఖ కవి జయరాజు ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో కొందరు ప్రకృతి ప్రేమికులకు బుద్ధ ఆరోగ్య దీక్షను ఇచ్చేందుకు సమాయత్తం అవుతున్నారు. తద్వారా రాష్ట్ర వ్యాప్త ఆరోగ్య ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కార్యక్రమాన్ని రూపొందించుకోనున్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుద్ధ పౌర్ణమి వరకు సుమారు 40 రోజులు పాటు ఈ దీక్షలను కొనసాగించనున్నారు. ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు వీరు చేస్తున్న యజ్ఞం సఫలం కావాలని కోరుకుంటున్నాను.

**జి. సుగుణారావు,**
**ఆల్టర్నేటివ్ తెరపిస్ట్,**
**ఉదయ్ నేచర్ క్యూర్ సెంటర్,**
**కొత్తగూడెం, సెల్: 9963188715**

# ప్రజలను ఐక్యం చేస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు

### ■ మతవిద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి
### ■ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యా ద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కులాలు మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో బిజెపి, ఆర్ఆర్ఎస్, బజరంగ్ దళ్ లాంటి శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పుచ్చకాయలు మొక్కల పంపిణీ



**భద్రాచలం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భముగా భద్రాచలం కు లక్షలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణము చూసి తరించుటకు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులకు పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం నందు శ్రీ సీతారామ చంద్రుని చిత్రపటానికి తుమ్మలపల్లి ధనేశ్వర రావు, చల్లగుల్ల నాగేశ్వరరావు, ఎం వి ఎస్ నారాయణ, అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి పానకం వడపప్పు మజ్జగ ప్యాకెట్లు, మంచినీరు ప్యాకెట్లు, పుచ్చకాయ ముక్కలు భక్తులకు ఇచ్చి కార్యక్రమం ప్రారంభించారు. ఆరు క్వింటాలు పుచ్చకాయలు, 3వేల మంచినీటి ప్యాకెట్లు, 2000 మజ్జిగ ప్యాకెట్లు, ఐదు కేజీల వడపప్పు, 50 కేజీల బెల్లంతో పానకం తయారుచేసి భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కేఎస్ఎల్వీ ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్రావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, %వా%రాజబాబు, సుబ్బయ్య చౌదరి శ్రీరామ్ శెట్టి కృష్ణ, విష్ణు మలకల బద్రీనాథ్, శ్రీమతిదారనళిని, శ్రీమతి శిరీష, శ్రీమతి కళావతి,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# గార్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 6:** బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం బిజెపి కార్యకర్తలు మండల కేంద్రమైన గార్ల తో పాటు మండలం పరిధిలోని సీతంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గార్ల లో ఏర్పాటు చేసిన బిజెపి పతాకాన్ని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్ ఆవిష్కరణ చెయ్యగా సీతంపేట లో బిజెపి మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని పార్టీకి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు నక్క శివ కృష్ణ, ఇల్లందు నియోజకవర్గ వర్గ కో కన్వీనర్ నాగరాజు, జస్వంత్ ఠాగూర్, మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన మంచి నీటి కష్టాలు

**పరిగి, ఏప్రిల్ 6 (నవభూమి)** గ్రామాల్లో మంచినీటి కష్టాలు మొదలయ్యాయి. వికారాబాద్ జిల్లా,దోమ మండలం ఊటుపల్లి తండాలో మంచి నీటి కోసం పొలాల దగ్గరికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తాండవాసులు వాపోతున్నారు.త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఒక్క సింగిల్ ఫేస్ మోటార్ లో కూడా నీరు సరిగ్గా రాకపోవడంతో పంట పొలాల్లోకి వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటున్నామని,ఇట్టి విషయాన్ని అధికారులకు పలుమార్లు ,ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండాపోయిందని,సమస్య పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కమనీయం రమణీయం సీతారాముల కళ్యాణం

- ఆద్యంతం భక్తి పార్వస్యంతో మంత్ర ముద్రులైన ప్రజలు
- కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా అంబరాన్నంటిన సీతారాముల కళ్యాణం



**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 6-** దాంపత్య జీవితానికి కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత అన్నదమ్ముల మధ్య బంధం ఇలా చెప్పుకుంటూ పోతే మానవ జీవితం సార్ధకతం కావాలంటే సీతారాము లాంటి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వేద పండితులు ఎందరో మహానుభావులు చెప్తుంటారు. శ్రీరామనవమి సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆద్యంతం భక్తిపార్వశంతో ప్రజలు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సుబ్లేడు గ్రామంలో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది రామ సహాయము నరేష్ రెడ్డి దంపతులు దగ్గరుండి సీతారాముల వారి కల్యాణాన్ని జరిపించారు తన సోదరుడు నవీన్ రెడ్డి అమెరికా నుండి వచ్చి సీతారాములవారే కళ్యాణి మహొత్సవంలో పాల్గొన్నారు దమ్మాయిగూడెం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు రాజకీయాలకు అతీతంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉన్నం రాజశేఖర్ భాను దంపతులు ఆలస్యం నాగేశ్వరావు విజయ దంపతులు వీరెల్లి రమేష్ రేవతి దంపతులు సీతారాముల కల్యాణాన్ని పీటల మీద కూర్చొని వేద పండితుల చేతుల మీదుగా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట గ్రామంలో సీతారాముల దేవత విగ్రహాలను విడిదింటి నుండి మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు మధ్య కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ మాట్లాడుతూ దమ్మాయిగూడెం గ్రామంలో సీతారాముల కళ్యాణం కులమతాలకు రాజకీయాలకు అతీతంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆ సీతారాముల దీవెనలతో గ్రామ ప్రజలు మండల ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. సాయంత్రం దమ్మాయిగూడెం పురవీధులలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి ఘర్షణన వాతావరణం లేకుండా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, దొండేటి రాజు, వేంపల్లి సైదులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలు హాజరై కళ్యాణాన్ని తిలకించారు









# రామయ్య సేవలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్


- యాత్రికులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ చేసిన బివి రాజు



**భద్రాచలం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవలు అందించారు. ప్రధానంగా రామాలయం రోడ్డులో ప్రత్యేకస్టాలను ఏర్పాటు చేసి యాత్రికులకు భక్తులకు పులిహోర పానకం మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు బివి రాజు, ఉపాధ్యక్షురాలు కళ్యాణి లు మాట్లాడుతూ దేశ నలుమూల నుండి వచ్చి యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని పులిహోరతో పాటు పానకం మజ్జిగ మంచినీళ్లను కూడా అందిస్తున్నామని, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఈ విధంగా సహాయ చేయడం ఎంతో ప్రత్యేకమని బీవీ రాజు స్పష్టం చేశారు. దక్షిణ మధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో యాత్రికులకు సేవ చేయాలని లక్ష్యంతో తానే స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యానని ఇంత మంది భక్తులకు లేదనకుండా పులిహోర పానకం మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మిని ఈ సందర్భంగా బీవీ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అందించారు


# మావోయిస్టు ముక్త్ భారత్

- మావోయిస్టుల చర్చల ప్రతిపాదన పట్టించుకోని అమిత్ షా
- మావోయిస్టులకు ఎటువంటి మినహాయింపు లేదు
- ఆయుధాలతో ఉన్న వారి సంగతి కేంద్ర బలగాలు చూసుకుంటాయి
- ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రండి
- ఆపరేషన్ కగార్ కొనసాగుతుంది
- ద్విముఖ వ్యూహంతో ముందుకే



**కొత్తగూడెం ఏప్రిల్ 5 ( జమీల్ అహ్మద్ / నవభూమి ప్రతినిధి:** ఆపరేషన్ కగార్ తోనే దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని హెచ్చరించిన కేంద్ర హెూం శాఖ మంత్రి కొంత వ్యూహం మార్చారా... కగార్ తో ముఖ్యంగా చత్తీస్గడ్ లో ఆదివాసీ గిరిజనులు ఎక్కువగా చనిపోతూ ఉండటం, కొన్ని విమర్శలు వస్తుండటంతో ద్విముఖ వ్యూహం అమలు దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఒక పక్క ఎన్కౌంటర్ లతో పాటు మావోయిస్టు విముక్త ప్రాంత ప్రోత్సాహకాలు అందించడం, లొంగుబాట్లు ప్రోత్సాహించే చర్యలు చేపట్టారు. శనివారం దంతేవాడ లో పర్యటించిన కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా కొన్ని కొత్త పథకాలు ప్రకటించారు. వాటితో పాటు వరాలు ఇచ్చారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మావోయిస్టుల గడ్డ చత్తీస్గడ్ శనివారం పర్యటించారు. ముందుగా హెలికాప్టర్ లో దంతేవాడ చేరుకొని మాదంతేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ గిరిజనుల సాంస్కృతి బస్టర్ మహాపండుం సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ చైత్ర నవరాత్రి అష్టమి అని ఇప్పుడే మాదంతేశ్వరి మాత ఆశీర్వాదం తీసుకొని ఇక్కడికి వచ్చానని వచ్చే నవరాత్రికి మావోయిస్టులు లేకుండా చేస్తామన్నారు. మహారాజా ప్రవీణ్ చంద్ర భంజ్ దేవ్ శ్రద్ధాంజలి ఘటించారు. యువత ఆధునికమైన విద్యను నేర్చుకోవాలని ప్రపంచంతో పోటీ పడాలని ఛత్తీస్గడ్ ఆచారాలు, సాంస్కృతి దేశానికే ఒక ఆభరణం లాంటివన్నారు. చత్తీస్గఢ్ కు తొలి ఆదివాసి ముఖ్యమంత్రి విష్ణుదే వ్ శాయి అయ్యారని అన్నారు. తునికాకు ప్రభుత్వం నేరుగా 5500కి కొనుగోలు చేస్తుందని దళారీ అవసరం లేదన్నారు. మావోయిస్టుల భయంతో ఈ సొమ్ము దళారుల చేతిలోకి వెళ్లేదని ఇప్పుడు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో వేస్తారని చెప్పారు. ఎవరి చేతిలో అయితే ఆయుధాలు ఉన్నాయో వారికి ఇక్కడ నుండి వినతి చేస్తున్నానని ఆయుధాలు వీడనాడి జనజీవన స్రవంతిలో కలవాలన్నారు. మావోయిస్టులు చనిపోతే ఎవరికి ఆనందం కాదన్నారు. గత 50 ఏళ్లుగా అభివృద్ధి చెందలేదని ప్రధాని మోడీ అభివృద్ధి చేస్తున్నారని ఇవన్నీ సాధ్యం కావాలంటే ముందు శాంతి ఉండాలని ప్రతి గ్రామంలో హాస్పటల్ అందరికీ ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆరోగ్య భీమా ఉండాలని ఆకాంక్షించారు. మావోయిస్టు విముక్త గ్రామాలకు కోటి నజరానా ప్రకటించారు. ఏ గ్రామంలో అయితే ప్రతి మావోయిస్టును





గ్రామస్తులు లొంగిపోయేలా చేస్తారో ఆ గ్రామాన్ని మావోయిస్టు రహిత గ్రామంగా గుర్తించి ఆ గ్రామా అబివృద్ధి కి రూ కోటి కేటాయిస్తామన్నారు. యువకులను చంపుతున్నారని అపవాదులు మోపుతున్నారని, ఎవరిని చంపాలి అనుకోరని ఆయుధాలు వీడనాడి జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. మీ పూర్తి బాధ్యత దేశ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయుధాలు పట్టుకొని ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకోలేరని ఆయుధాలు వీడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. దేశంలో తొలిసారి ఆదివాసీ మహిళను దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి ని చేశామన్నారు. చత్తీస్గఢ్ అభివృద్ధి అంటే కాంకేర్ నుండి కలెక్టర్, సుకుమా నుండి సబ్ ఇన్స్పెక్టర్, బస్తర్ నుండి బారిష్టర్, దంతేవాడ నుండి డాక్టర్ కావాలన్నారు. మావోయిస్టులు వ్యతిరేకంగా రెండు విధాలుగా ముందుకు వెళు న్నామని అభివృద్ధి కోసం తుపాకులు, అవసరం లేదని కంప్యూటర్ కలం కావాలని హితవు పలికారు.

మావోయిస్టులు లొంగుబాటు బాట పట్టారని ఈ సంవత్సరం 521మంది,గతేడాది 831 లొంగిపోయిన వారి పునరావాసం అభివృద్ధి తాము చూసుకుంటామని, ఎవరైతే చేతిలో తుపాకీతో ఉంటారో వారి పని భద్రతా బలగాలు చూసుకుంటాయని హెచ్చరించారు. 2026 మార్చి చివరినాటికి దేశంలో మావోయిస్టుల లేకుండా చేస్తామని అమిత్ షా మరో సారి స్పష్టం చేశారు. ఒకప్పుడు బస్తర్ అంటే భయం ఇప్పుడు బస్తర్ భవిష్యత్ అన్నారు. మావోయిస్టుల కోసం ఎటువంటి మీనహాయింపు లేదన్నారు. ఒకప్పుడు బుల్లెట్లు మోత మోగిన ఇప్పుడు బస్టర్ లో బడి గంటలు మోగుతున్నాయని రాజమార్గాలు వేస్తున్నామని, మీ ఊరికి కోటి రూపాయలు వస్తాయని మీ గ్రామంలో ఎవరైతే మలిషియా సభ్యులు మావోయిస్టులు ఉన్నారో ఒక సభ నిర్వహించి వారందరినీ సరెండర్ చేయాలని కోరారు. కగార్ కొనసాగుతుందన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా మావోయిస్టుల గడ్డ ఛత్తిస్గడ్ నుండి ఏమైనా ప్రతి స్పందిస్తారని ఆశించారు. అయితే ఆయన ఆ గడ్డ నుండి మావోయిస్టులకు ఎటువంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు

## గార్లలో వైభవంగా రామములోరి కల్యాణం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 6:** మండల కేంద్రమైన గార్ల తో పాటు మండలం పరిధిలోని అయా గ్రామాల్లో ఆదివారం సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ రామ నవమిని పురస్కరించుకొని ముస్తాబు చేసిన ఆలయాల్లో అలంకృతులైన సీతా రాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రతిష్టింపజేసి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ తంతును పండితులు పూర్తి చేశారు. మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన పలువురు పీటలపై కూర్చుని కన్యాదానం చేయగా భక్తులు భారీగా పాల్గొని కల్యాణ తంతును వీక్షించారు.

## కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 6:** సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ఖమ్మం జిల్లా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ అని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కొనియాడారు. ఆయన గుండెపోటుతో మధురైలో మరణించడం ఎంతో బాధాకరం అన్నారు. యర్రా శ్రీకాంత్ ప్రజల సమస్యలపై పోరాటం చేయడంలో, సామాజిక న్యాయం సాధించడంలో తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆయన ప్రజాసేవ, ధీర్య పోరాటం, నిబద్ధత, మరియు న్యాయ సాధనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన జీవితం యువతకు ప్రేరణనిచ్చేలా ఉందన్నారు. ఆయన ప్రజల హక్కుల కోసం పాటుపడుతూ, ఖమ్మం జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలకు మార్గదర్శకునిగా నిలిచారని, ఉద్యమాల ద్వారా వివిధ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారన్నారు. పార్టీ కార్యకర్తల మధ్య సామరస్యాన్ని మరియు ఐక్యతను పెంపొందించడంలో ఆయన తనదైన ముద్ర వేసారని అన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

## ఎర్రుపాలెం వే బ్రిడ్జి వద్ద లారీలో డ్రైవర్ మృతి

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 6:** ఎర్రుపాలెం మండల కేంద్రంలోని వే బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగింది.స్థానిక ఎస్సై వెంకటేష్,పోలీసులు తెలిపిన వివరాలు. ఎర్రుపాలెం వే బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గ్రామానికి చెందిన కంకణాల రమేష్ కు చెందిన లారీ డ్రైవర్ కొంపల్లి వెంకటేశ్వర రావు (58) తండ్రి నరసింహారావు,(చంటి గూడెం)అశ్వాపురం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,వే బ్రిడ్జి వద్దకు లారీ తీసుకొనివచ్చి లారీలోనే అకస్మాత్తుగా మృతి చెందాడని తెలిపారు.మృతికి గల కారణాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆస్పటల్ కు మధిర ఆర్కే ఫౌండేషన్ బాధ్యులు రామకృష్ణ ఆధ్వర్యంలో చేర్చారు



## కార్మిక వర్గ స్థాపనకు ఆధ్యుడు బి.టి.రణదివే

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 6:** జాతీయ స్థాయిలో కార్మిక వర్గ స్థాపనకు ఆధ్యుడు, సిఐటియు ప్రధాన నాయకుడు,కార్మిక పక్షపాతి బి.టి రణదివే నిరంతరం పేద ప్రజలు,కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. రణదివే వర్ధంతి వేడుకలను ఆదివారం గార్ల సివిల్ సప్లై గోడౌన్ ఆవరణలో సిపియం,సిఐటియుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కందునూరి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ ముంబై లోని వస్త్ర పరిశ్రమ కార్మికుల గిరిని కామ్గార్ సమాఖ్య లోను,రైల్వే కార్మికుల పోరాటాలలోను బి.టి.రణదివే క్రియాశీలకంగా కృషి చేశారని చెప్పారు. 1946 పిబ్రవరి లో జరిగిన నౌకాదళ తిరుగుబాటు కు మద్దతు గా సార్వత్రిక సమ్మె ను నిర్వహించడంలో బి.టి.రణదివే ప్రధానపాత్ర పోషించారని తెలిపారు.తెలంగాణ లో భూ స్వాముల దోపిడీ, వెట్టి చాకిరీ కి వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాట మైన తెలంగాణ సాయుధ పోరాట కాలంలో



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బి.టి.రణదివే సాయుధ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారని చెప్పారు.ఈ కార్యక్రమం లో సిఐటియు మండల అధ్యక్షుడు అంబటి వీరాస్వామి,సిపిఎం,సిఐటియు నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.మౌలానా,కె.రామకృష్ణ,వి.ఇస్తారి,సర్వయ్య,కొటయ్య, రాంబాబు, రమేష్, ముత్తయ్య,సాయి,లక్ష్మి, ఏసు,అంజీ,కార్మికులు పాల్గొన్నారు.

# 42వ డివిజన్లో అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారామ కల్యాణం






**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 6:** ఖమ్మంనగరంలోని 42వ డివిజన్లో శ్రీరామనవమి పండగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కళ్యాణాన్ని చూడటానికి భక్తులు వందల సంఖ్యలో హాజరయ్యారు. సీతారాముల కల్యాణం పురోహితులు శ్రీ చంద్ర శేఖరం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులకు పానకాలు, పులిహార, లడ్డు మొదలైన ఫలహారాలను అందజేశారు. ఈ కార్యక్రమంను గుడి కమిటీ నాయకులైన తోడేటి లింగరాజు యాదవ్ పర్యవేక్షించి మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని, అందరూ అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో బీ చలపతిరావు,జి సీతారాములు, పి వెంకటరమణ, రాచబండి సంపత్, గుంటి వెంకట్, ముత్తబోయిన రవి,ఏ అశోక్, మల్లికార్జున్, తోట లక్ష్మణరావు, కనకం శేఖర్, గుంటి లక్ష్మణ్, కార్పొరేటర్ తోట రామారావు, బిక్షం పాల్గొన్నారు

# మండలవ్యాప్తంగా అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం





**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 6 :** ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం అన్ని గ్రామాల్లో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆయా గ్రామాల గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మీనవోలు గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగగా శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు. ఎర్రుపాలెం, రేమిడిచర్ల, కొత్తపాలెం, పెగడ్లపాడు, మలుగుమాడు, సకినవీడు, బుచ్చిరెడ్డిపాలెం, సత్యనారాయణపురం, గౌరవరం, ఈనగాలి, రాజుల దేవరపాడు, కాసవరం, భీమవరం, బనిగాండ్లపాడు శ్రీ విజయకోదండరామ స్వామిఆలయాలలో శ్రీసీతారామకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించిభక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ప్రాతఃకాల మునఆలయాలలో మామిడితోరణాలు కట్టారు.శ్రీ సీతారామచంద్రమూర్తికి పట్టు వస్త్రములు, పెళ్లి పీటలు, గరిగముంత, బాషికాలు, మంగళ సూత్రాలు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాటయోధుడు నల్లమల గిరిప్రసాద్





**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 6 నవభూమి:** సిపిఐ సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ ప్రస్థానం కమ్యూనిస్ట్ పార్టీ చరిత్రలో భారతదేశ రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. భారత కమ్యూనిస్ట్ పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపేల ఉంటుంది. ఆదివారం ఆయన 95వ జయంతి సంధర్భంగా అశ్వరావుపేట కేంద్రంలోని సయ్యద్ మియాజాని భవన్ లో ఆయన సిపిఐ పార్టీ కోసం చేసిన కృషిని గుర్తి చేసుకుంటూ నల్లమల గిరి ప్రసాద్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగినది. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం నల్లమల్ల గిరిప్రసాద్ ఫోటోకు పూలమాలను వేసి, సిపిఐ జెండాను ఆవిష్కరించారు.

**కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ జీవిత చరిత్ర:**
నల్లమల ప్రసాద్ ఖమ్మం జిల్లా, మధిరమండలం, తొండల గోపవరం గ్రామంలో ఏప్రిల్ 6, 1931లో జన్మించాడు.తండ్రి పేరు నల్లమల రామయ్య,భార్య పేరు కమలాదేవి,ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నల్లమల గిరిప్రసాద్ మద్రాస్ కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఆంధ్రా మహాసభ సాగిస్తున్న కార్యకలాపాలపట్ల ఆకర్శితులయ్యాడు.1947లో చదువుకు స్వస్తిచెప్పి ఆంధ్రా మహాసభలోను,తర్వాత కమ్యూనిస్టుపార్టీలోను చేరాడు. నిజాం రాక్షస పాలనలో రజాకారుల మూకలు గ్రామాలపై పడి బీభత్సకాండ జరుపుతుండగా ప్రజలు తిరగబడి సాయుధపోరాటానికి పిలుపునిచ్చినపుడు తుపాకి చేతబట్టి సాయుధ పోరాట యోధుడయ్యాడు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంపినపుడు గిరిని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్ నల్లమల గిరిప్రసాద్గా మారి గిరి దళాన్ని ము్ందుకు నడిపాడు.సాయుధ పోరాటం అనంతరం ఐదు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపాడు.1953లో అప్పటి ప్రభుత్వం గిరిప్రసాద్పై అనేక కేసులు నమోదుచేసి జైలుకు పంపింది. ఆ కేసులలో ఏదీ రుజువు కాలేదు.

రాజకీయ జీవితం: 1953లో ఉద్యమ భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై ఏకదాటిగా 11 సంవత్సరాలపాటు పనిచేశారు.1962 లో ఖమ్మం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు.కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు విశేష కృషిచేశారు.1978లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు పనిచేశారు.విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షునిగా,1992 నుంచి రాజ్యసభ సభ్యుడుగా పనిచేశాడు. 1992లో సి.పి.ఐ జాతీయ కార్యదర్శిగా, 1996లో ఉపప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్గా పనిచేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నల్లమల గిరిప్రసాద్ 1997 మే 24 న ఆయన 66వ యేట తుదిశ్వాస విడిచారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ1950 దశకం నుండి మొదలుకొని నల్లమల గిరిప్రసాద్ గారు సిపిఐ పార్టీ లో ఉంటూ ఎన్నో ఉద్యమాలలో ప్రధాన భూమిక పోషించారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించారు అన్నారు. 1953 నుండి మొదలుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, శాసనసభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా పార్టీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో కూడా ఎన్నో ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.సిపిఐ పార్టీ కోసం ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్క సిపిఐ కార్యకర్త, అభిమాని,నాయకుడు పనిచేయాల్సిన భాధ్యత ఉంది అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ అద్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు జక్కం బలరాం, సయ్యద్ జాకీర్, మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి, షేక్ రీజ్వానా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ధ సూర్య కుమారి, షేక్ రసూల్ బీ, సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ దస్తగిరి, కనితి శ్రావణి, రోహిణి, ఎం.దుర్గ, దూదిగం విజయ్, కలపాల రమేష్, వేమన లక్ష్మి, ఏఐటియుసి మండల నాయకులు పటాన్ జలాల్, దోమల అనిల్, షేక్ అబ్బాస్, షేక్ లాలు, పి.చెన్నారావు, పిల్లెం బొత్తయ్య, కొనకళ్ళ శ్రీను, సిపిఐ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న వడ్ల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

- జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్
- కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి
- రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటనే పూర్తి చేయాలి
- కూసుమంచి మండలంలో కొనుగోలు కేంద్రాలను, ముదిగొండలోని రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పౌర సరఫరాల అధికారి






**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 06:** సన్న వడ్ల కొనుగోలు నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పౌర సరఫరాల అధికారి, కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని, ముదిగొండ లోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సన్న ధాన్యం కొనుగోలులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100 శాతం కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.

ముదిగొండలోని సత్యసాయి రైస్ మిల్లును తనిఖీ చేసిన జిల్లా పౌర సరఫరాల అధికారి రైస్ మిల్లు వద్ద ధాన్యం అన్ లోడింగ్ కు సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉండాలని, ఎటువంటి కోతలు విధించకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని అన్నారు.

ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి భజన మందిరంలో కళ్యాణ మహోత్సవం









**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ శాస్త్రి రోడ్ లో ఉన్న భజన మందిరంలో శ్రీ సీతారాముల స్వామి వారి మూలవిరాట్ కు ఆదివారం ఉదయం 7:00 గంటలకి కళ్యాణ మహోత్సవం నిర్వహించామని, ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్ దంపతులు మున్సిపాలిటీ కమిషనర్ సుజాత పాల్గొన్నారు. రామాలయ ప్రాంగణంలో కళ్యాణ మహోత్సవం వర్తక సంఘం, రామాలయ భజన మందిరం భక్త బృందం వారిచే సంయుక్త ఆధ్వర్యంలో అతి వైభవంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో సుమారుగా 15000 మందిపైగా భక్తులుతిలకించారు. భక్తులందరికీ చల్లటి మంచినీళ్లు, పానకం, వడ పప్పు, తీర్థప్రసాదాలు, కళ్యాణ, తలంబ్రాలు, అన్న ప్రసాదం, ఏ లోటు లేకుండా పది స్టాల్స్ వేసి అందించామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి, శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ పర్యవేక్షక అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలియజేశారు. ఈ కళ్యాణమును ఆనంద్ శర్మ వేద పండితులు వంశీకృష్ణ చార్యులు అనేకమంది వేద పండితుల ఆధ్వర్యంలో జరిపించారు. ఈ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు స్పెషల్ ఎట్రాక్షన్ గా రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందిన చిన్నారులు ఉప్పు శెట్టి ఆకాంక్ష మోక్షజ్ఞ లు రామగానం చేశారు. ఈ చిన్నారులు జే సంతోషి మాత నాట్య నిలయం గురువు వరలక్ష్మి, శిష్యులు, శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం మహోత్సవమునకు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా సెక్రెటరీ సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, మహిపతి రామలింగం ఉప్పు శెట్టి రాహుల్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ పర్యవేక్షక కమిటీ సభ్యులు ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్ మాలే రాజేష్, పెండ్యాల బ్రదర్స్, లక్ష్మీపతి, తాటికొండ సురేష్, సంక రవి కొప్పరపు రాము, దోమల ప్రవీణ్, మహిళా సేవాదళ్ సభ్యులు వంకదార ఇందిరా పెండ్యాల రోజలక్ష్మి, చలవాది రాజ్యలక్ష్మి సంకరమ, మౌనిక, అందరూ కూడా చాలా సహకరించి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా వైభవంగా నిర్వహించారు.

# రజక సంఘం యువజన కార్యవర్గం ఎన్నిక

**మెదక్ ప్రతినిధి నవభూమి-** రజక సంఘం అభివృద్దే దేయంగా పనిచేస్తాన నిరజక సంఘం మెదక్ యువజన అధ్యక్షులు బక్కకారి శివ వెల్లడించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ మదేలేశ్వర ఆలయంలో జిల్లా యువజన కమిటీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బక్కవారి శివ, ఉపాధ్యక్షులుగా చౌదరి నవీన్, చౌదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా బి.శివ, కార్యదర్శులుగా భాను, గాంగేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా లైన్ శివకుమార్, సలహాదారులుగా ఎన్నుకున్నారు

# జమలాపురంలో వైభవంగా శ్రీ సీతారామ చంద్రుల దివ్య కళ్యాణం

**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 6 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వకుళ్ళ మాత స్టేడియంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యకళ్యాణం అంగరంగ వైభవంగా ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులుఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రాత:కాల అర్చన, నిత్య అనుస్థానములు, హెూమములు మరియు"బలిహరణ" అనంతరం శ్రీ సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా మంగళ వాయిద్యముల నడుమ వేదమంత్రోచ్ఛారణలతో కళ్యాణ వేదికవద్దకు జైశ్రీరామ్,జై జైశ్రీరామ్అంటూ భక్తుల శ్రీరామనామస్మరణ మధ్యనతీసు కొనివచ్చారు. శాస్త్ర యుక్తముగా గణపతి పూజ,పుణ్యాహవాచనం, మండపారాధ నలు, నవగ్రహ పూజల అనంతరం శ్రీరామచంద్రస్వామిని వరునిగా,సీతమ్మ తల్లిని వధువుగా పూజించి దేవస్థానం తరపున ఉప్పల మురళి మోహన శర్మ, దంపతులు కన్యాదాతలుగా శ్రీరామచంద్ర మూర్తికిసీతమ్మఅమ్మవారినిసమర్పించరు. బ్రహ్మశ్రీ పురాణం రవికుమార్ శర్మ సీతా రామ కళ్యాణం నిర్వహించారు. దేవస్థానం తరపున కార్యనిర్వాహణాధికారి కె జగన్ మోహన్ రావుదంపతులు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి శ్రీవారి తరుపున పట్టు వస్త్రములు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని రమణీయంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా కన్యాదానం,జిలకర బెల్లం, మంగళసూత్రం కట్టే విధానం,తలంబ్రాలు పోసే విధానాన్ని వర్ణిస్తూ ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ చేసినవ్యాఖ్యానం భక్తులను సంతోషపరిచినది. విచ్చేసిన భక్తులకు మంచినీరు ఏర్పాటు చేశారు. కళ్యాణా నికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదము వితరణ చేశారు."రామరసం"అను పిలవబడు బెల్లం పానకం,ప్రసాదం భక్తులకు



అందించారు. సాయంత్రం 6 గంటలనుండి గ్రామసేవగా హనుమంతు ని వాహనంపై సీతారామ చంద్రస్వామి వారిని ఉంచి గ్రామసేవ నిర్వహించారు. శ్రీ స్వామివారి దత్తత దేవాలయమైన వెంకటాపురం గ్రామంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో సీతారామ స్వామివారి దివ్యకళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణధికారి జగన్ మోహన్ రావు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, మాజీ చైర్మన్ ఉప్పల కృష్ణ మోహన్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు కె విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ,రఘురామకృష్ణ శాస్త్రి, వెంకటరమణ, రామకృష్ణ శాస్త్రి, ఆలయ వేదపండితులు విజయకృష్ణ, సాయి అభిలాష్ శర్మ,చక్రధర్,అర్చకులు, సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు. స్వామివారి గ్రామసేవలో జమలాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం కోలాటం నిర్వహించారు.









# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి ఎప్రిల్ 6 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండుగగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్క రోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి, బుచ్చన్నగూడెం, అబ్బుగూడెం, రాజాపురం, పెంట్లం, జానకిపురం, జానకిపురం, భీమునిగూడెం, ఎర్రగుంట



తదితర ప్రాంతాల్లో రాములోరి కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కళ్యాణ మండపాలలో పూజలు చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల







**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా పాల్వంచ పట్టణంలో జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, పాల్వంచ భజన మందిరం రామాలయంలో, బొల్లేరుగూడెం రామాలయంలో, సీతారాం పట్నం, ప్రశాంతి నగర్ కాలనీ, వెంగళరావు కాలనీ, రాహుల్ గాంధీనగర్, జయమ్మ కాలనీ, శ్రీనివాస కాలనీలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో కొత్వాల సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో వందలాదిమంది భక్తులు, మహిళలు ఆలయం ప్రాంతాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు మండపాల వద్ద జరిగిన అన్నదానం, పానకం, దద్దోజనం, పాయసం పంపనిల కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కె ఆచార్యులు, మహిపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నల్లమల్ల సత్యం, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, కాపా శ్రీనివాసరావు, కాపర్తి వెంకటాచారి, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, సందు ప్రభాకర్, షేక్ షఫీ, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, చిన్న పండు, మల్లిపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం







**ఏనుకూరు, నవభూమి, ఏప్రిల్ 6:** మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన రోడ్లు గల రామాలయంలో, చ చెరువు కట్ట బజార్లో చిన్న రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, తూతకలింగన్నపేట రామాలయం, ఇందిరానగర్,తిమ్మారావుపేట, నాచారం తదితర గ్రామాలలో ఆలయాలు, పందిళ్లను ముస్తాబు చేసి మంగళ వాయిద్యాల మధ్య, వేద పండితులచే విగ్రహమూర్తులను మండపాల వద్దకు చేర్చి అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. వేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు , పానకాలు అందజేశారు. ఏనుకూరులోని దాసు కాలనీలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని చిన్నలు పెద్దలు అందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు

# గుత్తి కోయిల కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- పిల్లలకు మాతృ భాషలో విద్యను అందించాలి
- డిఈ చుంచు రామకృష్ణ







**ఏన్కూరు నవభూమి ఏప్రిల్ 6:** కొత్త మేడేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న గుత్తి కోయిల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి అక్కడ వారి పిల్లల్ని ఆదుకోవాలని విద్యుత్ శాఖ డిఈ చుంచు రామకృష్ణ కోరారు. ఆదివారం అయినా తన మిత్రులతో కలిసి మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామంలో గుత్తి కోయిల కుటుంబాలను సందర్శించారు. వారి జీవన పరిస్థితులు చూసి ఆయన చెలించిపోయారు. పిల్లలంతా పౌష్టికాహారం అందక రక్తహీనతతో బాధపడుతున్నారని తెలుసుకొని పెద్దలకి పౌష్టికాహార కిట్లను పిల్లలకు విద్యాసామాగ్రిని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం వచ్చి అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తి కోయిల కుటుంబాలకు ఇంతవరకు మౌలిక సదుపాయాలు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తాగునీరు విద్యుత్ సౌకర్యం లేక 15 సంవత్సరాలుగా అంధకారంలో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పిల్లలు విద్యకు దూరమై ఆలనా పాలన లేక అడవి ప్రాంతానికి పరిమితమయ్యారని అన్నారు. విద్యార్థుల యొక్క ప్రాథమిక హక్కు విద్యను అందించడంలో అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్త మేడిపల్లి గ్రామంలో ఉన్న ఆదివాసీల మౌలిక సదుపాయాలు కల్పించి వారి కుటుంబాలను ఆటవిక జీవనం నుండి జనసంచారంలోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ కేఎస్ రామారావు పూసం నీరజ ఏన్కూరు మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు పూసం శ్రీకాంత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్,ఎంపీ వంశీ చిత్రపటాలకు పాలాభిషేకం

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణము పూర్తి అయినందుకుగాను ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డ%శీ% వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లెరాజు,నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, బాల్క సుమన్ హయాంలో నిర్మాణ పనులు నత్తనడకగా నడిచి క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవరోదం అయ్యారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు మేమేదో చేసామని ప్రగల్బాలు పలుకుతుండటం సిగ్గుచేటని అన్నారు.గత ప్రభుత్వం,బాల్క సుమన్ తో మున్సిపాలిటీకి ఒరిగిందేమీ లేదని, కనుచూపుమేరలో ఉండే క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ని పూర్తిచేయడంలో విఫలమయ్యారని దుయ్య బట్టారు. ఎమ్మెల్యే వివేక్ అసెంబ్లీ ఎన్నికల్లో క్యాతనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా నెల, నెల వర్క్ ప్రోగ్రెస్ పర్యవేక్షిస్తూ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావటంలో విశేష కృషి మరువలేనిదని కొనియాడారు.బాల్క సుమన్ గత పది సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణం జరగకూడదని దురుద్దేశంతో కాలయాపన చేస్తూ క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డు తగిలి, క్యాతనపల్లి ప్రజల ఆక్రోశాన్ని చవిచూసి ఎన్నికల్లో ఓటమిపాలైయ్యారని ఆరోపించారు.బిఆర్ఎస్ వర్గాలు వాళ్ల నాయకులు క్యాతనపల్లికి చేసిందేమీ లేదని,తెలిసి కూడా అబద్ధపు ప్రచారాలను చేస్తూ పబ్బం గడుపుతున్నారని, ఇకనైనా వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో క్యాతనపల్లి అభివృద్ధి లో పాలుపంచుకోవాలని బిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు ప్రజలు పాల్గొన్నారు



# రామనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు

**- కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం**

**- వేడుకగా దేవతామూర్తుల ఊరేగింపు**

**- అలరించిన నృత్య ప్రదర్శనలు**

**- అన్నదానాలతో భక్తి ప్రపత్తులు చాటుకున్న భక్తులు**











**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 6:** శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఆరెంపుల, బారు గూడెం, పొన్నెకల్లు, తీర్థాల, పల్లెగూడెం, మంగళ గూడెం, కాచిరాజు గూడెం, ఎం వెంకటాయపాలెం, పోలేపల్లి, ముత్తగూడెం, వరంగల్ క్రాస్ రోడ్ తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి, సీతారామ చంద్రస్వామి, అభయాంజనేయ స్వామి, మారెమ్మ తల్లి, లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తదితర దేవాలయాలన్నీ శ్రీరామ నామ స్మరణతో మారు మ్రోగాయి. ఆయా గ్రామాలలో వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాలలోని గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు పీటలపై కూర్చొని స్వామి వారి కళ్యాణాన్ని జరిపించి దేవతామూర్తుల దీవెనలు అందుకున్నారు. పలు గ్రామాలలో యువత ఉత్సాహవంతంగా ముందుకు వచ్చి ప్రజల సహకారంతో సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వహించటం గమనార్హం. కాగా కళ్యాణ వేడుకల అనంతరం అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దేవతామూర్తుల విగ్రహాలతో గ్రామాలలోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శనలు ఎంతో అలరించాయి.

# ఘనంగా ముగిసిన శ్రీదేవి వసంత నవరాత్రులు

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో ఆదివారం శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవముల వైభవంగా ముగిసింది. ఉదయం 5:00 గంటలకు సుప్రభాత సేన ప్రాత: కాలార్చన, శ్రీ చక్రార్చన, సూర్య నమస్కారములు, మూలమంత్ర, అనుస్థానం, చండీ సప్తసతీ పారాయణం, పూర్ణాహుతి, అవ బృదము ఆశీర్వచనాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటల నుండి మల్లెపూలతో లక్ష కుసుమార్చిన, లలితా సహస్ర నామములు,నిర్వహించారు. రాత్రి 7:30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ప్రత్యేకంగా శ్రీరామనవమి సందర్భంగా దేవస్థానం తరుపున భక్తులకు పులిహోర ప్రసాదం, పానకం తయారుచేసి వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థాన అర్చకులు, రుత్వికులు, సిబ్బంది రాత్రి 10 గంటలకు బలిహర కలశో ద్వాసన, దేవస్థాన వేద పండితులు పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

**పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి)లో ఆదివారం ఖమ్మం రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా జడ్జి, కొత్తగూడెం జిల్లా జడ్జి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఎం.ఎం.డి. కృష్ణవేణి దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ కె. సంధ్యారాణి. ధర్మాదాయ శాఖ జ్యూ య ల రీ వెరిఫికేషన్ అధికారి అంజనా దేవి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనాలతోపాటు అమ్మవారి శేష వస్త్ర ప్రసాదమును అందజేశారు.









# వాడ వాడలా సీతా రాముల పెళ్లి వేడుకల సందడి









**జూలురుపాడు, ఏప్రిల్ 06 (నవభూమి ప్రతినిధి)** చైత్ర శుద్ధ నవమి సందర్భంగా ఆదివారం శ్రీ సీతా రామచంద్రుల వివాహా వేడుకలు అంగరంగ వైభోగంగా కన్నుల పండువగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న దేవాలయాలలో వాడ వాడలా చిన్నా పెద్ద తేడా లేకుండా రామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల రామాలయంలో పెళ్లి వేడుకలలో సంప్రదాయ పద్ధతిలో భక్తి ప్రవత్తులతో పాల్గొన్నారు.కాకర్ల గ్రామంలో జరిగిన కార్య క్రమాలలో మాజీ ఎం పి టి సి పొన్నేకంటి సతీష్ కుమార్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పులిహోర బెల్లం పానకం పంపిణి చేశారు.అనంతరం అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కొన్ని సంస్థలు ప్రధాన రహదారి పై భద్రాచలం వెళ్ళే భక్తులకు పులిహోరా, పానకం, మజ్జిగ,మంచి నీరు అందించారు. వెంగన్నపాలెం, సాయిరాం తండా, పడమటనర్సాపురం,కొమ్ముగూడెం,
అనంతారం, గాంధీనగర్, గంగారం, సూరారం, గుండేపుడి, వినోబా నగర్,పాపకొల్లు,అన్నారుపాడు, గుండ్ల రేవు,బేతాళ పాడు,కరివారిగూడెం తదితర గ్రామాలలో నవమి వేడుకలు నిర్వహించారు.అన్ని గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా నాయకులు కలసి మెలసి దైవిక కార్య క్రమాలలో పాలు పంచుకున్నారు.ఆయా దేవాలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి పర్యవేక్షణలో భద్రతా చర్యలు తీసుకున్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- మహోత్సవం చూసి తరించిన భక్తజనం
- రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి

**కొత్తగూడెం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు. భద్రాచల సీతరామ చంద్రస్వామివారిని 11:35 నిమిషాలకు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదులతో, పూర్ణకుంభంతో సీఎం దంపతులకు ఘన స్వాగతం పలికారు. జగదానంద కారకుడు, జగదాభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే రాముల వారి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది.అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. దేవదేవుడి కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించచి తరించారు. ఆనంద పారవస్యంలో తేలియాడారు.

తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ,తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు.12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి,కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా

పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు. కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు.జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు.లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య

ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. మిథిలా స్టేడియానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దంపతులు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి,

నల్గొండ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం తెల్లం వెంకట్రావు, పినపాక పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, సత్తుపల్లి,వైరా రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం శాసనసభ్యులు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్.

ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.

స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హైకోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు.పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్

ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది.













